ప్రజాశక్తి

శుక్రవారం 24 మే 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

కౌంటింగ్ రోజు అంతా సైలెన్స్.?

- టపాసులు.. ఊరేగింపులపై నిషేధం
- జిల్లాఅంతటా పోలీసుల మాక్‌డ్రిల్..



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పోలింగ్ అనంతరం చెలరేగుతున్న ఘర్షణల నేపథ్యంలో ఎన్నికల సంఘం మరింత అప్రమత్తమవుతోంది. పోలీసుశాఖకు ఆదేశాలు జారీచేస్తోంది. ఇదే క్రమంలో కౌంటింగు రోజున అల్లర్లు, ఘర్షణలు చెలరేగే అవకాశాలున్నందున కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గెలిచిన అభ్యర్థులు ఓడిపోయిన వారిని పరోక్షంగా హేళన చేసే అవకాశాలుంటాయి. అప్పుడు రెచ్చిపోయి రెండు గ్రూపులూ అక్కడే గొడవలకు దిగే ప్రమాదం ఉంది. ఈ కారణాల రీత్యా ఊరేగింపులపై నిషేధం విధించారు. బాణాసంచాలు, టపాసులు పేల్చడంపైనా నిషేధం పెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా టపాసులు అమ్మిన, కొనుగోలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నిశ్శబ్దంగా ఉండాల్సిందే.. కౌంటింగ్ ముగిశాక అందరూ ఎవరిదారిన వాళ్ల వెళ్లక తప్పదు. పల్నాడు గొడవల నేపథ్యంలో జిల్లాలోనూ పోలీసుశాఖ అప్రమత్తంగా ఉంది. జిల్లాఅంతటా మాక్‌డ్రిల్ నిర్వహిస్తోంది. హింసకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటామనే దానిపై పోలీసులు ఇప్పుడు ఊరూ వాడా తుపాకులు పట్టుకొని ప్రదర్శనలు చేస్తున్నారు. నీళ్ల కొట్టడం, లాఠీఛార్జిలు ఎలా చేస్తారనేదీ చూపిస్తున్నారు. దెబ్బలు తగిలిన వారిని ఆసుపత్రులకు చేర్చే అంశాలను దృశ్యాల రూపంలోనే చూపిస్తున్నారు. అయితే జనంలో ఈ విషయాలు చర్చగా మారాయి. వాస్తవానికి పోలింగ్ కేంద్రాల్లో గానీ, కౌంటింగు కేంద్రాల్లో గానీ గొడవలకు దిగే బ్యాచ్ వేరుగా ఉంది. వాళ్లంతా రాజకీయ నేతల వెంటే ఉంటారు. వారికి పోలీసులు అన్ని రకాలుగా అండదండలు అందించడం వల్లనే ఇప్పుడీ పరిస్థితి వచ్చింది. ప్రజలు, సామాన్యులెవరూ పోలింగ్ కేంద్రాల్లో గొడవలు చేయలేదు. ఎవరి ఓటు వాళ్లేసుకొని వచ్చేశారు. అభ్యర్థుల వెంట, వారి కుటుంబీకుల వెంట ఉన్నవాళ్ల వల్లనే కేంద్రాల్లో గొడవలు జరిగాయి. మాక్‌డ్రిల్స్‌తో పాటు నేరస్తులపై నిఘా పెంచాలి. యువకులు చాలా మంది నేతల వెంట తిరుగుతున్నారు. వీళ్లను నేతలూ ప్రోత్సహిస్తున్నారు. వీరిని కంట్రోల్‌లో పెడితే అన్ని వ్యవహారాలూ చక్కబడతాయి.

ఆక్వా పార్కు.. శంకుస్థాపనకే పరిమితం

- నిధులు మంజూరు చేయకపోవడమే కారణం
- భూముల బదలాయింపులోనూ జాప్యం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నూతనంగా ఏర్పాటుచేసిన బాపట్ల జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో భాగంగా పలు పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రప్రభుత్వం తగిన విధంగా నిధులు మంజూరు చేయని కారణంగా జిల్లా ఏర్పడి రెండేళ్లు గడిచినా అభివృద్ధి పరంగా ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా జిల్లాలో ఆక్వా రంగానికి మరింత చేయూతను ఇవ్వడం ద్వారా ఆక్వా రైతులను మేలు చేసే పలు పథకాలను అందుబాటులోకి తేవాలని భావించారు. ఈ మేరకు జిల్లాలోని నిజాంపట్నం మండలం దిండి వద్ద 280 ఎకరాల్లో ఆక్వా పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనల ద్వారా ఆక్వా పార్కు కోసం రూ.250 కోట్లను కేటాయించడం జరిగింది. ఇందుకు రాష్ట్రప్రభుత్వం తన వాటా ధనం మంజూరు చేయని కారణంగా పార్కు పనులు ముందుకు సాగలేదు.



ఆక్వా పార్కు ప్రతిపాదిత ప్రాంతం

పార్కు కోసం కేటాయించిన భూములు రెవెన్యూ శాఖ నుంచి మత్స్యశాఖకు బదలాయింపులో జాప్యం నెలకొంది. ఈ ఏడాది మేలో ముఖ్యమంత్రి జగన్ నిజాంపట్నం వచ్చిన సందర్భంలో ఆక్వా పార్కుకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. అయితే నిధుల కొరత కారణం పార్కు ప్రాజెక్టు వ్యయాన్ని రూ.88 కోట్లకు కుదించారు. ఇందులో కేంద్రం వాటా ధనం రూ.53 కోట్లు కాగా రాష్ట్రం వాటా రూ.35 కోట్లుగా ఉంది. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన ద్వారా చేపట్టిన ఈ పార్కు ద్వారా పీతలు, పండుగప్పలు, రొయ్యల హేచరీలు, సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ కేంద్రం, నీటి శుద్ధి కేంద్రం నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. జిల్లాలోని బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం, నిజాంపట్నం, రేపల్లె, భట్టిప్రోలు, నగరం తదితర ప్రాంతాల్లో దాదాపు 25 వేల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. జిల్లాలో వెనామీ రకం సాగు అధికంగా ఉంది. స్థానికంగా వెనామీ, టైగర్ రొయ్యలు, పీతలు, పండుగప్పల సీడ్‌ను రైతులు తమిళనాడు, పుదుచ్చేరిలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఈ కారణంగా రవాణా వ్యయం పెరిగి రైతులకు అధిక భారం పడుతోంది. అలాగే రొయ్యలు, చేపలు, పీతల పంట చేతికి వచ్చాక రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేసి ఇక్కడ నుంచి చెన్నై, కృష్ణపట్నం, కాకినాడ తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ ప్రాసెసింగ్ చేసి ఎగుమతులు చేస్తున్నారు. జిల్లాలోని దిండి ప్రాంతంలో ఆక్వా పార్కు ఏర్పాటు ద్వారా స్థానికంగా సీడ్ దొరకడంతో పాటు, ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయని భావించారు. రైతులకు కూడా తక్కువ ▶ 2లో

నగరంలో నీటి 'హాలిడే'.?

- అర్ధాంతరంగా సరఫరా బంద్
- కమిషనర్‌కు సైతం సమాచారం లేని వైనం
- పరిస్థితులను పట్టించుకోని పాలకవర్గం



ఒకటో సమ్మర్‌స్టోరేజి ట్యాంక్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ అధికారులు నగరంలో నీటి హాలిడే ప్రకటించారు. గురువారం అర్ధాంతరంగా నగరమంతా నీటి సరఫరా నిలిపివేశారు. చెరువుల్లో సరిపడా నీరున్నా, సాగర్ నీరు రామతీర్థం జలాశయం నుండి ఒంగోలుకు విడుదలైనా.. నగర వాసులకు మాత్రం తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యం కారణంగా నగరవాసులు నిత్యం తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. నీటి హాలిడే విషయం కార్పొరేషన్ ఉన్నతాధికారులకు సైతం తెలియకపోవడం గమనార్హం.

ఇంజనీర్ల ఇష్టారాజ్యం..

నగరంలో మూడు రోజులకొకసారి నీటి సరఫరా జరుగుతుంది. ఆ నీటిని ప్రజలు పొదుపుగా వారి అవసరాల కోసం వాడుకుం టున్నారు. అయితే నీటి సరఫరా విషయంలో ఇటీవల స్పష్టత కరువైంది. ఏ రోజు నీరు వస్తుందో.! వచ్చినా ఏ సమయానికి వస్తుందో.! ప్రజలకు అంతుపట్టడం లేదు. గురువారం ఉన్నట్టుండి నగరమంతా నీటి సరఫరా నిలిపివేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారు లకు సైతం సమాచారం లేదు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో వచ్చే నెల 15 వరకు మూడు రోజులకు ఒకసారి సరఫరా చేసేందుకు సరిపడా నీరు అందుబాటులో ఉన్నట్లు దిగువ స్థాయి సిబ్బంది చెబుతున్నారు. మరోవైపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపేందుకు గానూ సాగర్ నీరు గురువారం రామతీర్థం జలా శయం నుండి ఒంగోలుకు ఇరిగేషన్ శాఖ అధి కారులు విడుదల చేశారు. ఆ నీటిని చెరువులకు నింపుతున్నారు. ఈ క్రమంలో అధి కారులు నీటి సరఫరాను ఎందుకు ఆపారు.? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మండు వేసవిలో ఉన్నట్టుండి నీటి సరఫరాను అధి కారులు ఆపేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి సరఫరా నిలిపివేయడంపై ఆరా తీసేందుకు కార్పొరేషన్ ఇంజినీరు, ట్యాప్ ఇన్స్‌పెక్టర్‌లను సంప్రదించగా వారు ఫోన్లు తీయలేదు. దిగువస్థాయి సిబ్బందిని సంప్రదించగా ఒకరోజు నీటి సరఫరాకు బ్రేక్ ఇవ్వాలని మాత్రమే తమ సెక్షన్ హెడ్లు తమకు చెప్పినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం అధికారుల పనితీరుపై పాలకవర్గం, ఉన్నతాధికారుల ఉదాసీనతే నగరంలో నీటి సరఫరా గాడి తప్పడానికి కారణంగా తెలుస్తోంది. మూడు రోజులకు ఒకసారి ఉన్న తాగునీటి సరఫరా షెడ్యూల్‌ని అమలు చేయకుండా, ఇంజినీర్లు ఎప్పుడు పడితే అప్పుడు ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా షెడ్యూల్‌ని నాలుగు రోజులకు, ఐదు రోజులకు మారుస్తుండంతో ▶ 2లో

నాకూ సమాచారం లేదు: కమిషనర్

గురువారం ఒంగోలు నగరంలో అర్ధాంతరంగా నీటి సరఫరాను నిలిపివేయడంపై 'ప్రజాశక్తి' నగరపాలక సంస్థ కమిషనర్ ఎం జస్వంతరావును వివరణ కోరింది. ఈ విషయంపై తనకు సమాచారం లేదని కమిషనర్ తెలిపారు. ఎందుకు నీటి సరఫరాను నిలిపివేశారో తనకు తెలియదని సమాధానం ఇచ్చారు. విషయం కనుక్కుంటానని చెప్పారు. నీటి సరఫరాలో లోపంపై ఆరా తీస్తామన్నారు.



ప్రమాదంలో నుజ్జయిన కారు

ఎదురెదురుగా ఢీకొన్న కార్లు

- మహిళ మృతి
- ఐదుగురికి గాయాలు

3లో ▲

ఓట్ల లెక్కింపునకు చర్యలు

సిఇఒకు వివరించిన కలెక్టర్ దినేష్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

2ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఈఒ) ముఖేష్ కుమార్ మీనా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్ట్రాంగ్ రూములకు కల్పించిన భద్రత, ఓట్ల లెక్కింపు రోజున భద్రత సిబ్బంది మోహరింపు, లెక్కింపునకు అవసరమైన టేబుల్స్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కోసం తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ దినేష్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలోని పరిస్థితిని ఈ సందర్భంగా సిఈఒకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈనెల 22వ తేదీన రాండమైజేషన్ నిర్వహించామని, జూన్ మూడో తేదీన రెండో విడత రాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. కౌంటింగ్ రోజైన 4వ తేదీన మూడో విడత రాండమైజేషన్ నిర్వహించి వారు విధులు నిర్వహించే గదులను కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు అదనంగా కేటాయించిన అబ్జర్వర్లతో ఈ మొత్తం ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సమన్వయం చేసుకున్నట్లు సిఈఒకు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఒ ఆర్. శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజా తీర్పును శిరసావహించాలి

6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలు: ఎస్పీ గరుడ సుమిత్ సునీల్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కౌంటింగ్ వేళ నడుచుకోవాల్సిన తీరును వివరించడానికి జిల్లా ఎస్పీ గరుడ సుమిత్ సునీల్ వివిధ పార్టీల నాయకులతో యర్రగొండపాలెంలోని వైష్ణవి ఫంక్షన్ హాలులో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 4వ తేదీన జరగాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఈ క్రమంలో సున్నితమైన అంశాల పట్ల నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గెలుపు ఎవరిదైనా ప్రజా తీర్పును శిరసా వహించాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గుంపులుగా తిరగడం, ర్యాలీలు నిర్వహించడం, బాణాసంచా, డీజేలతో భారీ శబ్దాలు చేస్తూ విజయోత్సవాలు నిర్వహించడం నిషేధమన్నారు. ఎదుటి వర్గాలను రెచ్చగొట్టే చర్యలు, వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యకర్తలు, అభిమానులు చట్టబద్ధంగా వ్యవహరించే బాధ్యతను నాయకులు తీసుకోవాలన్నారు. జూన్ 4వ తేదీన కౌంటింగ్ ముగిసినా కోడ్ అమలుతో పాటు సెక్షన్ 144, సెక్షన్ 30 పోలీస్ యాక్టు జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్ రోజున అనవసరంగా రోడ్లపై సంచరించడంపై నియంత్రణ ఉందన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు సంయమనంతో మెలగాలని, ఎన్నికల వేళ తలెత్తే అలజడులు కేవలం తాత్కాలికం అని, వీటి కోసం స్నేహాలను, బంధుత్వాలను విచ్చిన్నం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బాలసుందర్‌రావు, యర్రగొండపాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ పి శ్రీలేఖ, యర్రగొండపాలెం సీఐ రాములు నాయక్, ఎస్ఐ సుదర్శన్‌తో పాటు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


నాయకులతో మాట్లాడుతున్న ఎస్పీ గరుడ సుమిత్ సునీల్

ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలంలో ముందస్తుగా అక్రమంగా అడ్మిషన్లు జరుపుతున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జీవన్‌కుమార్ కోరారు. విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. గురువారం కొమరోలులో జరిగిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలు పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ధనార్జనే ధ్యేయంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఎటువంటి బుక్స్ గాని, యూనిఫాం గాని విద్యాసంస్థలు విక్రయించరాదని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టం ప్రకారం కొనసాగాలని, పరిమితంగా అడ్మిషన్లు చేయాలని, బస్సులలో పరిమితంగానే విద్యార్థులను రవాణా చేయాలని, అధిక ఫీజులను అరికట్టాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో పెద్దఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

జార్జి కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో 23వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంగోలు ట్రిబుల్ ఐటీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సిసి నిర్వహించిన గౌరవ వందనాన్ని అయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన 2020 అడ్మిటెడ్ బ్యాచ్‌కి గ్రాడ్యుయేట్ పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథి డాక్టర్ భాస్కర్ పటేల్ కీ నోట్ అడ్రస్‌లో మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్స్, సామర్థ్యం మరియు పోటీతత్వం కలిగి ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థికి జాబ్ అనేది షార్ట్ టర్మ్ అని, కెరీర్ అనేది లాంగ్ టర్మ్ అని అన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రతి ప్రశ్నకు జవాబు ఆలోచన ద్వారా సమాధానం కనుగొనాలని అన్నారు. ఆటిట్యూడ్, బిహేవియర్, క్లారిటీ అండ్ కమ్యూనికేషన్ వంటి సుగుణాలను కలిగి ఉంటే జీవితంలో రాణించవచ్చని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ అకడమిక్స్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధి పతులు, అకడమిక్ కౌన్సిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ భాస్కర్ పటేల్

ఇందిరా నగర్‌లో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండ పాలెం పట్టణంలోని ఇందిరా నగర్‌లో డ్రైనేజీ సౌకర్యం లేక మురుగు నీరంతా ఇళ్ల మధ్యలోనే నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. ఎప్పుడో 30 ఏళ్ల నాడు ఇందిరా నగర్‌లో గృహ యజమానులు నిర్మించుకున్న చిన్నపాటి మురుగు కాలువలు మరమ్మతులకు గురయ్యాయి. అప్పటి నుంచి పంచాయతీ వారు ఇప్పటి వరకు డ్రైనేజీ కాలువలు నిర్మించలేదు. దీంతో ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థపు నీరు, వర్షపు నీరు రోడ్ల మీద, ఇండ్ల పక్కన ఖాళీ స్థలాల్లో నిలిచి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. మురుగు గుంతల్లోని దోమలు రాత్రులందు చంటి పిల్లలను, వృద్ధులను కుడుతున్నాయి. మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులకు కారణాలుగా మారుతున్నాయి. ప్రజలు వ్యాధుల బారిన పడకముందే డ్రైనేజీ సౌకర్యం కల్పించి మురుగు నీటిని పట్టణానికి దూరంగా తరలించాలని ఇందిరా నగర్ వాసులు కోరుతున్నారు.


డ్రైనేజీ సౌకర్యం లేక నిలిచిన మురుగు నీరు

గెలుపోటములు సమానమే

ప్రజాశక్తి-సంతనూతలపాడు

క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని వైసీపీ మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి అన్నారు. మండలంలోని మంగమూరు హైస్కూలు ప్రాంగణంలో గురువారం ఎంసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఎంసీసీ కమిటీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్‌పర్సన్ షేక్ అల్లీసాహెబ్ గ్రామ మాజీ సర్పంచ్ అబ్బూరి శంకరరావు, వైసీపీ గ్రామ అధ్యక్షుడు పాలపర్తి వెంకారెడ్డి, యువ నాయకులు దుంపా ఇంద్రసేనారెడ్డి, నాయకులు దమ్మాల శ్రీనివాసరావు, కంకణాల సురేష్, నిర్వాహకులు కే శివ, బి వెంకటేశ్వర్లు, జీ నాని, కే మారుతి పాల్గొన్నారు.

నగరంలో నీటి 'హాలిడే'.?

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల్లో తీవ్ర అసంతప్తి వ్యక్తమవుతోంది.

పట్టించుకోని 'పాలకవర్గం'

నగరంలో ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన నగరపాలక సంస్థ పాలకవర్గం తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తోంది. సాధారణ ఎన్నికలు నేపథ్యంలో గత 50 రోజులుగా పాలకవర్గం పెద్దలు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వదిలేశారు. ఇప్పుడు ఎన్నికలు ముగిసి పది రోజులు దాటినా కార్పొరేషన్ పాలనపై దష్టి పెట్టలేదు. దీంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నగరంలో పారిశుధ్య నిర్వహణపై నిత్యం ఫిర్యాదులు వస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోతోంది. పారిశుధ్య నిర్వహణపై అటు పాలకవర్గం, ఇటు ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. మరోవైపు తాగునీటి సరఫరాలో కూడా అవాంతరాలు వస్తుండటంతో అసలు కార్పొరేషన్‌లో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మేయర్ గంగాడ సుజాత నగరంలో అందుబాటులో ఉన్నప్పటికీ పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాను చక్కదిద్దే చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

శంకుస్థాపనకే పరిమితం

(మొదటిపేజీ తరువాయి)

ధరలు సీడ్ లభిస్తుంది. రైతులకు ఖర్చులు తగ్గుతాయి. పార్కు ఏర్పాటుతో జిల్లాలో ఆక్వా సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. గతేడాది మే నెలలో నిజాంపట్నం వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆక్వా పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఇక్కడే ఉన్న దిండి ప్రాంతాన్ని పర్యాటకంగా కూడా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. ఈ మేరకు ఆక్వా పార్కుకు కేటాయించిన భూమి నుంచి 50 ఎకరాలు పర్యాటక శాఖకు బదలాయించాలని ఉత్తర్వులు వచ్చాయి. ఈ మేరకు రెవెన్యూ అధికారులు భూమి విభజన చేసి సరిహద్దులు నిర్ణయించి, ఆక్వా పార్కుకు, పర్యాటక శాఖకు అప్పజెప్పాలి. ఈ విషయంలో జాప్యం నెలకొంది. ఈ విభజన పనులు పూర్తయితే టెండర్లు పిలిచే అవకాశం ఉంటుంది. కేంద్ర నిధులు ఉన్నప్పటికీ రాష్ట్రం నుంచి నిధుల విడుదల కాక పనులు ముందుకు సాగలేదు. జిల్లాలోని ఆక్వా రైతులకు మేలు చేసే ఆక్వా పార్కు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్యలపై చర్చకు కోడ్ అడ్డు

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండలం మండల పరిషత్ సమావేశపు కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందువలన ఎలాంటి సమస్యలపై చర్చ జరగట్లేదని, ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు అర్జీ రూపంలో ఇస్తే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ రాజ్‌కుమార్

గ్రంథాలయంలో ఖోఖో పోటీలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథపాలకుడు డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులను నిర్వహించారు. 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు కథలు చదివించడం, కథలు చెప్పించారు. డ్రాయింగ్ వేయించారు. ఖోఖో తదితర ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


వేసవి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి
శుక్రవారం 24 మే 2024

కనిగిరిలో ట్రాఫిక్ కష్టాలు

- రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలు
- వాహన చోదకులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు



ట్రాఫిక్‌లో చిక్కుఉన్న వాహన చోదకులు

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి మేజరు పంచాయతీ నుంచి నగర పంచాయతీగా, మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయ్యింది. ఆ స్థాయిలో వసతులు లేవు. ప్రధానంగా రహదారులను విస్తరించలేదు. దీంతో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు.

రోడ్డు విస్తరణ ఏదీ...

ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యలతో అల్లాడుతున్నారు. అయినప్పటికీ అధికారులకు పట్టడం లేదు. ఇరుకురోడ్లను విస్తరించలేదు. ఆక్రమ కట్టడాలను తొలగించడం తదితర చర్యలు చేపట్టలేదు. కనిగిరి మున్సిపాలిటీ నుంచి బొడ్డు చావిడి, నాజ్ సెంటర్, సురా పాపిరెడ్డి చౌక్ వరకూ రోడ్డును విస్తరించలేదు. ఆయా ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించకుండానే సిమెంట్ రోడ్డు నిర్మించారు. బొడ్డు చావిడి నుంచి నాజ్ సెంటర్ వరకూ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఆక్రమణలు తొలగించే ధైర్యం చేయలేక రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. ఒంగోలు బస్టాండు బొడ్డు చావిడి సెంటర్ వరకు, నాజ్ సెంటర్ నుంచి సురా పాపిరెడ్డి చౌక్ వరకూ ఒకే రోడ్డు ఉంది. ఈ రహదారిని కొన్ని చోట్ల పెద్దదిగా కొన్నిచోట్ల చిన్నదిగా నిర్మించారు. చెప్పుల బజార్, గార్లపేట రోడ్, వైఎస్ఆర్ రోడ్, తీగల గొంది రోడ్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అక్కడ రహదారులు ఇరుకుగా ఉన్నాయి. పార్కింగ్ సౌకర్యం కూడా లేదు. ఫలితంగా నిత్యం సమస్య ఏర్పడుతోంది. షాపింగ్ కోసం టూ వీలర్స్, ఫోర్ వీలర్స్‌పై వచ్చేవారికి వాహనాలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియని పరిస్థితి ఉంది. పార్కింగ్ చూపించకుండానే పోలీసు అధికారులు జరిమానాలు విధిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పామూరు బస్టాండ్ లోని చర్చి సెంటర్ వద్ద ఆర్‌టిసి బస్సులు నిలుపుతుతున్నారు. బస్సులు డిపోకు వెళ్లకుండా అక్కడే తిప్పుకోవడం వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉంది. పామూరు, సిఎస్‌పురం వైపు వెళ్లాలంటే డిపోలో బస్సులు అందుబాటులో లేని కారణంగా పామూరు బస్టాండ్ కు రావడానికి ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. అసలే ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. వ్యాపారులు సరుకులను పెద్ద వాహనాలలో తెచ్చుకొని పగలే అన్‌లోడ్ చేయించుకోవడ వల్ల కూడా ట్రాఫిక్ సమస్య మరింతగా పెరుగుతుంది. సరుకులను రాత్రి సమయంలో అన్‌లోడ్ చేసుకుంటే కొంత మేర ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని ప్రజలు చెబుతున్నారు.

వాహనాలకు జరిమానా వేసే అధికారులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పట్ల ఆసక్తి చూపడం లేదు. రోడ్ల కూడలి వద్ద తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయడం లేదు. రోడ్ల వెంబడది ఆక్రమణలను తొలగించి రహదారులను విస్తరించకపోవడం పట్ల మున్సిపల్ అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. రోడ్ల వెంబడి తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులే ట్రాఫిక్ పోలీసులుగా మారి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుకోవాల్సి వస్తుంది. పార్కింగ్ సౌకర్యం కల్పించడం, ట్రాఫిక్ సమస్య పరిష్కరించడంలో చొరవ చూపకుండా వాహనదారులు, చిరు వ్యాపారులపై అధికారులు ప్రతాపం చూపడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రతినిత్యం గంటల తరబడి ట్రాఫిక్ చక్రబంధంలో ప్రజలు చిక్కుకొని అల్లాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు రహదారి వెంబడి ఆక్రమణలను తొలగించి, రోడ్లను విస్తరించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న కార్లు

- మహిళ మృతి
- ఐదుగురికి గాయాలు



మృతిచెందిన శిరీష

ప్రజాశక్తి-వేటపాలెం

కార్లు ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతిచెందింది. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన వేటపాలెం మండలం పందిళ్ళపల్లి వద్ద ఉన్న జంగిల్ కేఫ్ సమీపంలో 216 జాతీయ రహదారి గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కనిగిరి గ్రామానికి మన్నేపల్లి శిరీష (35), ఆమె భర్త మన్నేపల్లి జంగిల్కర్ బాపట్లలో బంధువుల ఇంటిల్లో జరిగిన శుభాకార్యక్రమానికి కారులో వెళ్లారు. అనంతరం కనిగిరి బయలు దేరారు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి మరో కారు యూటర్న్ తీసుకుంటూ ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. దీంతో శిరీష అక్కడిక్కడే మృతిచెంది. ఆమె భర్త జంగిల్కర్‌కు తీవ్రగాయాలయ్యాయి. మరో కారులోని రాంబాబు, భరత్, బాబ్జీ, అనీష్ అనే వారు గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ జి.సురేస్ ఘటనా స్థలానికి చేరుకొని కారు అద్దాలు పగలగొట్టి క్షేత్రగాత్రులను బయటకు తీశారు. 108 చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రోడ్డు ప్రక్కన నిల్చొని వారిని కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలం పరిధిలోని చినారికట్ల జంక్షన్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని చింతగుంట గ్రామానికి చెందిన చింతగుంట సాల్మన్, కిషోర్, బోడపాడు గ్రామానికి చెందిన బుదాల గురవయ్య పనుల నిమిత్తం బైకుపై కనిగిరి వెళ్తున్నారు. మార్గమధ్యలో చిన్నారికట్ల జంక్షన్ వద్ద బైకును ఆపారు. రోడ్డు పక్కన నిల్చొని ఉన్నారు. అదే సమయంలో కనిగిరి నుంచి పొదిలి వైపు వెళ్తున్న కారు ఢీకొంది. దీంతో సాల్మన్, కిషోర్, గురవయ్య గాపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఒంగోలు హాస్పిటల్‌కు తరలించారు. . కొనకనమిట్ల ఎస్ఐ కె.మాధవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

వాటర్ ఫ్రిజ్ బహూకరణ

దర్శి: దర్శిలోని భవిత కేంద్రానికి శింగరాయకొండకు చెందిన చుండూరి శ్రీనివాసరావు, శ్రీలత దంతపతుల కుమార్తె మాధురి పుట్టినరోజు సందర్భంగా రూ.10వేల విలువైన కూలింగ్ వాటర్ ఫ్రిజ్ గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల పట్ల భవిత కేంద్రాల్లోని రిసోర్స్ పర్సన్లు చూపిస్తున్న ఆదరణ అభినందనీయమని తెలిపారు. ఎంఇఒ కాకర్ల రఘురామయ్య, మాట్లాడుతూ భవిత కేంద్రాన్ని సందర్శించిన వారంతా తమ వంతు సాయం అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు జి.సుబ్రమణ్యం, శ్రీనివాసరావు, దళిత సేన నాయకులు జి.ప్రేమ్‌కుమార్, డాక్టర్ కళ్యాణి, చిన్నారులు పాల్గొన్నారు.

14 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు : ఆర్ఒ

దర్శి : జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ భాగంగా దర్శి నియోజకవర్గ అసెంబ్లీకి సంబంధించి ఒంగోలులోని రైస్ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు. 282 పోలింగ్ కేంద్రాలకు సంబంధించ ఓట్లను 14 టేబుల్‌పై లెక్కించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 20 రౌండ్లు లెక్కింపు జరుగుతుందన్నారు. 14 టేబుల్‌లకు టేబుల్‌కు ఒక ఇవిఎం చొప్పున 14 ఇవిఎలను ఒకేసారి లెక్కిస్తారని తెలిపారు. ఆవిధంగా 20 రౌండ్లలో 282 ఇవిఎంలను లెక్కిస్తారన్నారు. కౌంటింగ్ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు తమ తరపున ఒక ఎజెంట్‌ను నియమించుకోవచ్చునని తెలిపారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి బడుల్లో చేర్పించాలని ఎంఇఒ బి.శివన్నారాయణ తెలిపారు. సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. 40 రోజులు పాటు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిని చిన్నారులను గుర్తించడమే పనిగా అధికారులు సర్వే చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టిలు రామిరెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం

- ఉప్పలపాడు యువకుడు మృతి
- నలుగురికి గాయాలు
- దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా ఘటన



మృతిచెందిన వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

నెల్లూరు జిల్లా, దుత్తలూరు మండలం, చింతకుంట గ్రామం వద్ద కారును లారీ ఢీకొంది. ఈ ఘటన సిఎస్‌పురం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఓ యువకుడు మృతి చెందాడు. మరో నలుగురికి తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను నెల్లూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అందిన వివరాల ప్రకారం... ఉప్పలపాడు గ్రామానికి చెందిన పాలుగుళ్ళ వెంకటేశ్వర రెడ్డి (30) హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి కారులో తిరుపతి దైవదర్శనానికి వెళ్లారు. అనంతరం బుధవారం రాత్రి ఉప్పలపాడుకు బయలు దేరారు. కారు చింతకుంట గ్రామసమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది.దీంతో కారు డుపుతున్న వెంకటేశ్వర రెడ్డి అక్కడికక్కడే మతిచెందాడు. ఆయన తండ్రి సుబ్బారెడ్డి, తల్లి నారాయణమ్మ, భార్య మంజులత, అక్క కుమారుడు అభిరుప్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. సుబ్బారెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. మతుడు వెంకటేశ్వరరెడ్డికి ఐదు నెలల క్రితమే వివాహమైంది.

వ్యవసాయ శాఖ సిబ్బంది సమావేశం



మాట్లాడుతున్న ఎడిఎ రమణారావు

ప్రజాశక్తి - వెలిగండ్ల

2023 –24 సంవత్సరం రబీ సీజన్‌లో వర్షపాతం తక్కువగా నమోదైనందున వెలిగండ్ల మండలాన్ని కరవు మండలంగా ప్రకటించినట్లు కనిగిరి డివిజన్ వ్యవసాయ శాఖ ఎడిఎ రమణారావు తెలిపారు. వ్యవసాయ శాఖ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఈ క్రాప్ చేసుకున్న రైతుల పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలన్నారు. రైతు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలను నమోదు చేసి వారి యొక్క వివరాలను ఆయా పంచాయతీలోని రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ నిమిత్తం బోర్డులపై ఏర్పాటు చేయాలన్నారు. రైతులు కూడా వ్యవసాయ శాఖ అసిస్టెంట్లకు సహకరించి వారికి కావాల్సిన ధ్రువపత్రాలను అందజేయాలన్నారు. పంటలు 33 శాతం కంటే ఎక్కువగా నష్టపోయిన రైతుల వివరాలు 34 ప్రొఫార్మా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఒ ఎన్ రంగకష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లారీ టైర్లు చోరీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణానికి చెందిన యాసిన్ ఖాన్‌కు చెందిన లారీ టైర్లను బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. యాసిన్ భారత్ పెట్రోల్ బంకు వద్ద లారీ ఉంచాడు. గురువారం ఉదయానే అక్కడి వెళ్లగా లారీ కనిపించలేదు. దీంతో లారీ కోసం గాలించాడు. పెద్దారవీడు మండలంలోని కర్రోల సమీపంలో లారీ ప్రత్యక్షమైంది. అయితే లారీ టైర్లు, బ్యాటరీలు, పట్టా, లారీలోని ఖరీదైన వస్తు సామగ్రిని దొంగలు అహరించారు. లారీని అక్కడే వదిలేసి వెళ్లారు. ఈ ఘటనపై బాధితుడు యాసిన్ ఖాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ అంకమరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బుల్లెట్ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రోడ్డు దాటున్న వ్యక్తి బుల్లెట్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుటు గురువారం చోటు చేసుకుంది. షేక్ మస్తాన్ అనే వ్యక్తి రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో బుల్లెట్ ఢీకొంది. అనంతరం రోడ్డు పక్కన నిలిపి ఉన్న కారును ఢీకొట్టి బోల్తా కొట్టింది. బుల్లెట్ నడుపుతున్న వ్యక్తి సైడ్ కాలువలో పడిపోయాడు. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుల్లెట్ నడుతున్న వ్యక్తి హెల్మెట్ పెట్టుకోవడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

సత్రం ఆస్తులు కాపాడతాం

ప్రజాశక్తి - బాపట్ల


కోన రఘుపతి

పేరం గరుడా చలం నాయుడు తూర్పు సత్రం ఆస్తులను ఏ ఒక్క వ్యక్తికో, సంస్థకో చెందనివ్వనని మాజీ ఎంఎల్‌ఎ కోన రఘుపతి అన్నారు. తన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ప్రయోజనాలకే తూర్పు సత్రాన్ని ఉపయోగిస్తామని అన్నారు. దీనిపై ఈపాటికే దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్‌తో మాట్లాడి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు ఇచ్చిన లీజును రద్దు చేయాలని కోరామని అన్నారు. లేని పక్షంలో కోర్టును ఆశ్రయించి లీజును రద్దు చేయిస్తామని అన్నారు. సత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ ఏడాది ఫిబ్రవరి 18న శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అపర కర్మలు చేసుకోవడానికి ప్రత్యేక భవనం, వసతి ప్రత్యేక గదులు నిర్మిస్తున్నామని అన్నారు. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో పేద విద్యార్థులకు ప్రతి యేటా స్కాలర్ షిప్ అందజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.


అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్

అన్న సంతర్పణ ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక భావన్నారాయణ స్వామి 1431 వార్షిక రథోత్సవం సందర్భంగా మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో సందర్శకులకు అన్నసంతర్పణ గురువారం నిర్వహించారు. భవనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే రథోత్సవంలో వేలాది మంది సందర్శకులకు అన్నదానం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19ఏళ్లుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం ప్రతి ఏడూ నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో బాబు నాగేంద్ర, కె సుబ్బారావు, వక్కల గడ్డ శ్రీనివాసరావు, దేశరాజు వెంకటరమణ బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


టిడిపి నేత నరేంద్రవర్మ పుట్టిన రోజు వేడుకల్లో నాయకులు

నరేంద్రవర్మ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పుట్టినరోజు వేడుకలను స్థానిక రైలుపేటలో టిడిపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. నరేంద్ర వర్మ నిలువెత్తు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కర్పూర రామారావు, రైలుపేట నాయకులు అద్దంకి సోమశేఖరరావు, సీతాలు పాల్గొన్నారు.

ముగిసిన ఎపిఇఎపి సెట్ పరీక్షలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎపి ఇఎపి సెట్ పరీక్షలు గురువారంతో ముగిసినట్లు కళాశాల సెక్రటరీ వనమ రామకృష్ణరావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈనెల 16 నుండి 23వరకు కాకినాడ జెఎన్‌టియు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పరీక్ష కళాశాలలోని టిసిఎస్ ఐయాన్ సెంటర్లో నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీశ్ బాబు తెలిపారు. చివరి రోజు 250మందికి 244 మంది హాజరైనట్లు తెలిపారు.

చేనేత కార్మికుల ఆత్మహత్యలు నివారించాలి

ప్రజాశక్తి -భట్టిప్రోలు


వినతిపత్రం అందజేస్తున్న చేనేత నాయకులు

చేనేత కార్మికుల ఆత్మ హత్యలను నివారించాలని, ఈపాటికే మృతి చెందిన కార్మికులకు రూ.50లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహశీల్దారు కార్యాలయంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం చేశారు. జనత కార్మిక సంఘం జిల్లా నాయకులు దీపాల సత్యనారాయణ, మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం కారణంగా నేసిన వస్త్రానికి గిట్టుబాటు ధర లేక చేసిన అప్పు తీర్చే మార్గం లేక సోమవారం రాత్రి అనంతపురం జిల్లా పెద్దవడుగూరుకు చెందిన చేనేత కార్మికుడు కుళ్లాయప్ప (40) ఆత్మహత్య చేసుకోగా, సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో బుధవారం మరో చేనేత కార్మికుడు సేల బాల చౌడయ్య(29) ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూలు, రంగులు, రసాయనాలు, చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీ కారణంగా చేనేత వస్త్రాల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ఎక్కడి కక్కడ వస్త్ర నిల్వల పేరుకుపోయాయని అన్నారు. దీని కారణంగా కార్మికులకు పనులు దొరక్క వరుస ఆత్మహత్యలు జరుగుతున్నాయని అన్నారు. వీరు ఇరువురు నేసిన వస్త్రాల ధరలు పెరగటం వలన అమ్ముడు పోక, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీనికి తోడు చేనేతకు గతంలో ఉన్న యారన్ సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్, పావలా వడ్డీ, హెల్త్ స్కీం తదితర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయడంతో చేనేత కార్మికుల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన కార్మికులకు ప్రభుత్వం తక్షణమే రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమపై వేసిన జీఎస్టీని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. యారన్ సబ్సిడీ, వంటి అనేక చేనేత రక్షణ సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు రావాల్సిన రిబేటు, ఆప్కో బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. బడ్జెట్లో చేనేతకు రూ.2వేల కోట్లు కేటాయించాలని, కార్మికులకు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, నిత్యం పెరుగుతున్న నూలు ధరలను స్థిరీకరించాలని, ప్రతి కార్మికునికి రూ.2లక్షలు ముద్ర లోన్ ఇప్పించాలని, తదితర డిమాండ్లను వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్ పాల్గొన్నారు.

కంద సాగుకు సిద్ధమైన రైతులు

ప్రజాశక్తి - కొల్లూరు


కంద సాగుకు సిద్ధం చేస్తున్న రైతులు

మండలంలోని లంక గ్రామాల్లో చెదురు మదురు వర్షాలు కురవడంతో కంద సాగుకు రైతులు సిద్ధం అయ్యారు. గత ఏడాది కందకు మంచి రేటు పలకడంతో ఈ ఏడాది ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాది ఒక పుట్టు కంద రూ.12వేల నుంచి రూ.14వేలు పలికింది. పుట్టంటే 250కేజీలు. ఒక ఎకరానికి 80పుట్లు దిగుబడి వస్తుందని అంచనా. ఈ విధంగా చూస్తే ఒక ఎకరానికి రూ.9.60లక్షల ఆదాయం వస్తుంది. అందువలన ఈ ఏడాది రైతులు కంద సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఒక ఎకరంలో కంద వేయాలంటే 20పుట్ల కంద అవసరమవుతుంది. ఈ విధంగా ఒక ఎకరానికి రూ.2.40లక్షలు ఖర్చు అవుతుంది. అందువలన రైతులు గత ఏడాది తక్కువ రకం కంద నిల్వ ఉంచుకొని ఆ కందను ఈ ఏడాది పొలాల్లో వేయడానికి ఉపయోగిస్తున్నారు. ఈ రేట్లును బట్టి ఒక ఎకరంలో కొత్తగా కంద కొని వేయాలంటే రైతుకు సాధ్యం కానీ పరిస్థితి ఉంది. ఒక ఎకరం సాగు చేయాలంటే కనీసం రూ.3లక్షల పైనే ఖర్చు అవుతుంది. ఆదాయం కూడా అదే విధంగా వస్తుంది. కంద ఎక్కువగా మే నెలలో వేస్తుంటారు. ఇది 7 నెలల పంట. ఇది నవంబర్, డిసెంబర్ నెలల్లో తవ్వకానికి వస్తుంది. ఎక్కువగా చెన్నై, కలకత్తా, బాంబే ఎగుమతి చేస్తుంటారు. కొనుగోలు దారులు ఆ రాష్ట్రాల నుంచే తొవ్వే కూలీలను కూడా తీసుకొచ్చి కొన్ని నెలలు వారిని ఇక్కడే ఉంచి తవ్విన కందను లారీల్లో లోడ్ చేసుకుని ఆ రాష్ట్రాలకు తరలిస్తూ ఉంటారు. దీనికి తోడు కంద సాగుకు వాతావరణం కూడా అనుకూలించాలి. కంద మంచి ఊట దశలో ఉన్నప్పుడు గాలి, తుఫానులు రాకూడదు. అలా వస్తే కంద ఫైరు విరిగిపోయి దిగుబడి తగ్గిపోతుంది. వాతావరణం అనుకూలిస్తే కంద సాగుతో రైతులు లాభాలు పొందగలుగుతారు.

ధర లేక పొగాకు రైతు దిగాలు

ప్రజాశక్తి - పర్చూరు


అమ్మకానికి సిద్ధం చేస్తున్న పొగాకు బేల్లు

ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరొకవైపు వాతావరణ అననుకూల పరిస్థితులు. ఇదికాక పంటకు అధిక పెట్టుబడులు వెరసి రైతులను మనోవేదనకు గురి చేస్తున్నాయి. రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టి సాగు చేసుకున్న రైతులకు సరైన మద్దతు ధర లేకపోవడంతో నష్టాలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితులలో ఏమి చేయాలో దిక్కుతోచక అయోమయంలో అన్నదాతలు ఉన్నారు. పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్లో 23,989 ఎకరాల్లో వైట్ బర్లీ పొగాకు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. లో గ్రేట్ పొగాకు క్వింటాలు రూ.14వేలకు పైచిలుకు పలకడంతో సాగు చేసుకున్న రైతులకు ఎంతో ఊరట నిచ్చింది. ఈ నేపథ్యంలో నాణ్యమైన బర్లీ పొగాకు పువ్వు మంచి ధర పలుకుతుందని ఆశపడ్డారు. ఆశ కాస్త అడి ఆశగా మారింది. లో గ్రేడ్ ధరకు మించి నాణ్యమైన పొగాకు కొనుగోలు జరగటం లేదు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు ఊగిసలాడుతున్నారు. ఎన్నికల వల్ల కొనుగోలు చేసేవారు ముందుకు రావడం లేదని రైతుల అనుకున్నారు. ఎన్నికలు ముగిసిన ధరలు పెరుగుదలలో మార్పు లేకపోవడం, కొనుగోళ్లు మందకొడిగా సాగడంతో రైతుల్లో తీవ్ర నైరాస్యం నెలకొంది. మరో ప్రక్క వర్షాలు పడుతుండటంతో చేతికి అంది వచ్చిన పంట దెబ్బతింటుందని రైతులు మనోవేదనకు గురౌవుతున్నారు. బహిరంగ మార్కెట్లో బర్లీ పుగాకుకు ధర ఉన్న వ్యాపారులు సిండికేట్‌గా మారడం వల్లే ధరలు దిగజారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రక్క ఖరీఫ్ సీజన్ సమీపిస్తుండడంతో పెట్టుబడుల కోసం అమ్మకాలు చేయవలసి వస్తుందని రైతులు అంటున్నారు. గత సంవత్సరం నాణ్యమైన పొగాకు క్వింటా రూ.18వేలకు కొనుగోలు చేశారు. దీంతో ఈ ఏడాది కూడా అనుకున్న మేర ధర ఉంటుందన్న ఆశతో రైతులు వ్యయ ప్రయాసలకు ఓర్చి వేల ఎకరాల్లో వైట్ బర్లి పొగాకు సాగు చేశారు. ప్రస్తుతం ఉన్న ధరలతో రైతుల్లో తీవ్ర వైరాగ్యం నెలకొంది. ప్రస్తుతం వ్యవసాయ ఖర్చులు, దానికి తోడు నామమాత్రపు దిగుబడులు, కనీస మద్దతు ధర ఉంటేనే పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఉందని తలలు పట్టుకుంటున్నారు.


ట్రై సైకిల్ అందజేస్తున్న ఎంఈఓ దేవరాజ్

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సర్వే

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మే ఒకటి నుండి జూన్ 9వరకు దివ్యాంగుల సర్వే కొనసాగుతుందని ఎంఈఓ నీలం దేవరాజ్ తెలిపారు. ఆదేపల్లిలోని భవిత కేంద్రం ద్వారా ఐఈడి ఉపాధ్యాయులు డి మేరీ ఇవాంజలింగ్, కె రత్నాకర్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నారు. భట్టిప్రోలు, అద్దేపల్లిలో 13 మంది నూతన దివ్యాంగులను గుర్తించినట్లు పేర్కొన్నారు. సర్వేలో గుర్తించిన దివ్యాంగులను ఆయా పాఠశాలల్లో చేర్పించేందుకు బడిబాటలో భాగంగా దీనిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సిబ్బందికి సహకరించాలని కోరారు. అనంతరం దివ్యాంగ విద్యార్థికి ట్రై సైకిల్‌ను బహకరించారు.


శిక్షణలో ఇమ్యునైజేషన్ జిల్లా అధికారి టి వెంకటేశ్వర్లు

ఆరోగ్య సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంపై వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి టి వెంకటేశ్వర్లు శిక్షణ ఇచ్చారు. పట్టణంలోని గీతా మందిరంలోని పిహెచ్‌సి, మోదేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాకానిపాలెం, గాజులపాలెం పిహెచ్‌సిల ఆరోగ్య సిబ్బందికి శిక్షణ గురువారం నిర్వహించారు. గర్భిణీ స్త్రీల నమోదు, కాన్పుల వివరాలు, రక్తహీనత, కుటుంబ నియంత్రణ, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం తదితర అంశాలను హెచ్ఎంఎస్ ఫుట్ నందు ఎలా నమోదు చేయాలనే దానిపై జిల్లా గణాంక అధికారి పి వేణు వివరించారు. కార్యక్రమంలో హరికృష్ణ, పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు సహకరించండి

ప్రజాశక్తి - పంగులూరు



ఎస్ఐ కెకె తిరుపతిరావు

రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు ఉన్నందు వల్ల ఎన్నికల లెక్కింపు పూర్తి అయ్యేవరకు గ్రామాల్లో శాంతి బధ్రతలను కాపాడటంలో ప్రజలు సహకరించాలని రేణింగవరం ఎస్ఐ కెకె తిరుపతిరావు కోరారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో పెట్రోల్, డీజిల్ అక్రమ విక్రయాలు నిలిపివేయాలని కోరారు. గ్రామాల్లో క్రాకర్స్ అమ్మకాలు కూడా నిలిపివేశామని చెప్పారు. అమ్మకాలు జరిపినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని, విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి - బాపట్ల


రథోత్సవ దృశ్యాలు

పట్టణంలోని భావనారాయణ స్వామి రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా సందర్శకులు రథాన్ని ముందుకు లాగారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కోన రఘుపతి దంపతులు, మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కొంటేనే దాహార్తి తీరేది..

- మూతపడిన వాటర్ ప్లాంట్లు
- తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు

ఆగ్రామం మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉంది. అయినప్పటికీ అక్కడి ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. నీరు కొంటేనే వారి దాహార్తీ తీరుతుంది. లేదంటే దాహం కోసం కేకలు తప్పడం లేదు. శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ గ్రామ ప్రజలు తాగునీటి కోసం కష్టాల గురించి ప్రత్యేక కథనం....

ప్రజాశక్తి-శింగరాయకొండ



బిందెలతో నీరు తెచ్చుకుంటున్న మహిళలు

పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాత శింగరాయకొండ గ్రామ ప్రజలకు తాగునీటి కష్టాలు అధికమయ్యాయి. శింగరాయకొండలోని వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఆటోలు నీరు తీసుకొని బిందె రూ.15 వంతున విక్రయిస్తున్నారు. గతంత్యరం లేక ప్రజలు నీరు కొనుగోలు చేసి తమ దాహార్తిని తీర్చుకుంటున్నారు.

పాత శింగరాయకొండ పంచాయతీలో సుమారు 2 వేలకు పైగా జనాభా ఉన్నారు. ప్రజల సౌకర్యార్థం గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దాతల సహకారంతో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయించారు. అనంతరం వైసిపి అధికారంలోకి వచ్చాకా ప్లాంట్ నిర్వాహణ బాధ్యతలను వైసిపి నాయకులు తీసుకున్నారు. నిర్వాహణ బాధ్యతలు తీసుకున్న నెల రోజులకే ఆ ప్లాంట్‌ను మూత వేశారు. పాత శింగరాయకొండ మెయిన్ గ్రామం, ఎస్‌సి కాలనీలోదాతలు సాకారంతో ఏర్పాటు చేసి వాటర్ ప్లాంట్ మూత పడింది. వాటర్ ప్లాంట్ల మరమ్మతుల పేరుతో పంచాయతీ నిధులు డ్రా చేశారు. మరమ్మతులు పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణ అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. వాటర్ ప్లాంట్ నిర్వహణపట్ల పంచాయతీ అధికారుల చేతులెత్తేయడంతో ప్రస్తుతం గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. ఉన్న వాటర్ ప్లాంట్ లో మూతపడ్డాయి. దాతలు ఇచ్చారన్న ఆలోచన కూడా లేకుండా అధికారులు వాటర్ ప్లాంట్లు మూత వేశారు. గత రెండు నెలల నుంచి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. పట్టించుకోవాల్సిన అధికారులు ఎన్నికల కోడ్ అంటూ తప్పించుకొని తిరుగుతున్నారు. తాగునీటి సమస్య ఎలా పరిష్కరిద్దామని ఆలోశించడం లేదు. ఆ గ్రామం చుట్టూ తాగునీటి వనరులు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడంలో అధికారులు విఫలమయ్యారు. గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తాగునీటి కోసం అవస్థలు పడుతున్నటుల గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద ఉన్న బోరు నుంచి నీరు తెచ్చుకొని తాగాల్సిన పరిస్థితి నెలకొంది. ఎస్‌సికాలనీ వాసులు పరిస్థితి మరి దారుణంగా ఉంది. శింగరాయకొండ నుంచి ఆటో వెళితే తప్ప వారికి తాగునీరు దొరకండ లేదు. మంచినీటి కోసం కాలనీ వాసులు పడుతున్న అవస్థలు అనీ, ఇన్నీ కావు. నీటి వనరులు ఉన్నప్పటికీ అవి తాగునీటి అవసరాల కోసం వినియోగించక పోవడం కూడా అక్కడి ప్రజలకు శాపంగా మారింది. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు మూతలు పడటం వెనుక కూడా అధికారుల నిర్లక్ష్యం అధికంగానే ఉంది. వాటికి ఎక్కడ నిధులు మళ్లించాల్సి వచ్చిదేనని దాతలు ఇచ్చిన వాటర్ ప్లాంట్లను మూసి వేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మూడ పడిన వాటర్ ప్లాంట్లను వినియోగం లోకి తమ దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



హోమియో మాత్రలు పంపిణీ చేస్తున్న నాయకులు

హోమియో మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

పుచ్చలపల్లి సుందరయ్య సుందరయ్య వర్ధంతి వారోత్సవాలలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ పావళ్ళ శంకరయ్య జ్ఞాపకార్ధంగా వడదెబ్బ నివారణ కోసం గురువారం హోమియో మాత్రలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని పెదఇర్లపాడు దళిత కాలనీలో 50 కుటుంబాలకు ఈ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బడుగు జనార్ధన్ మాట్లాడుతూ ఎండలో పని చేసే వారికి హోమియో మాత్రలు బాగా పని చేస్తాయన్నారు. కార్మికుల కోసం వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పని చేస్తుందన్నారు. ఎండలో మిర్చి కోతలకు, కరువు పనికి వెళ్ళే వారు, వడదెబ్బకు గురైన హోమియో మాత్రలు వేసుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు ప్రేమ్‌చంద్, ధ్యాన్‌చంద్ వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి ప్రజలకు వివరించి హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దమ్ము వెంకటేశ్వర్లు, అద్దంకి ఆనందరావు, సూరిపోగు యేసుదాస్, అత్యాల మోష, అరిగల శ్యాంసన్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -హనుమంతుని పాడు



కూలీలతో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వర్యం చేసేందకు కుట్ర చేస్తుందని, దాన్ని కూలీలందరూ ఐక్యంగా ప్రతికటించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి, మంగంపల్లి, వాలిచర్ల, పెదగొల్లపల్లి, తూర్పుపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగాఉపాధి హామీ పథకం నిధుల్లో కోత పెడుతున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకే నిధుల్లో కోత పెడుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది కూలీలు ఉపాధి పనులపై ఆధారపడి జీవిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు సబ్సిడీల కింద లక్షల కోట్ల రూపాయలు లబ్ధి చేకూరుస్తున్న కేంద్ర ప్రభుత్వం ఉపాధి నిధుల్లో కోత పెట్టడం దారుణమన్నారు పాలకులకు కార్పొరేట్ సంస్థల పట్ల ఉన్న ప్రేమ పేదల పట్ల లేదని విమర్శించారు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపాధి కూలీలందరూ ఐక్యమత్యంతో ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ప్రతి జాబ్ కార్డుదారుడికి 200 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. రోజు వారీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, మేట్లు పాల్గొన్నారు.



నూతన కమిటీ ఇదే

క్రీడాభారతి జిల్లా కమిటీ ఎన్నిక

శింగరాయకొండ : ప్రకాశం జిల్లా క్రీడాభారతి నూతన కమిటీ ఎన్నిక టంగుటూరులోని శ్రీనివాస థియేటర్ ఆవరణలో గురువారం నిర్వహించారు. క్రీడాభారతి కమిటీ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనంజయల్‌రెడ్డి, తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.సురేంద్రరెడ్డి. ప్రకాశం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు, జాతీయస్థాయి క్రీడాకారుల సమక్షంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రెసిడెంట్‌గా ప్రత్తిపాటి విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.లావణ్య. కోశాధికారిగా కె.రవి. వైస్ ప్రెసిడెంట్లుగా ఎల్.వెంకట రావు, పి.సురేష్. టి.రామ్మూర్తి, పి.అమతరాజు, జాయింట్ సెక్రెటరీలుగా డి.గంగయ్య, టి.రవికుమార్, కురిచేటి వెంకట్రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎం.ఉమామహేశ్వరరావు, పి.వెంకట్‌రెడ్డి, పి.వెంకటేష్, ఎం.ధనలక్ష్మి, కె.కోటేశ్వరి, ఎం.మంజుల, డి.రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధనంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో వేంచేయున్న రుక్మిణీ సత్యభామ సమేతశ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు గత నాలుగు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మోహిని ఉత్సవం నిర్వహించారు. అనతరం గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి గరుడవాహనంపై శ్రీవేణుగోపాలస్వామి అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి దీవి శ్రీధర్ బాబు , రంగయ్య పంతులు, దేవస్థానం కమిటీ చైర్మన్ పెంట్యాల జ్యోతి శ్రీనివాసరావు ,ఇఒ మీనిశెట్టి శ్రీనివాసరావు , ఆలయ సిబ్బంది సుబ్బారావు, వేణు ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న దాతలు

నిత్యావసరాలు అందజేత

కొండపి : మండల పరిధిలోని ముక్కోడిపాలెం గ్రామానికి చెందిన కడియం వసంతరావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఇంటి యజమాని మృతిచెందడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ విషయం గురించి తెలుసుకున్న ప్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, కొండపి స్టేట్ బ్యాంకు మేనేజర్ తెల్లపాలు శరత్ చేతుల మీదుగా మృతుడి భార్య సుజాతకు కుట్టు మిషన్ ,రెండునెలల సరిపడ నిత్యావసర సరకులు, రెండు బస్తాల బియ్యం, రూ.5 వేల నగదు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, ఫ్రెండ్స్ ఫౌండేషన్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటే చర్యలు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి -కనిగిరి



నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న అబ్దుల్ గఫార్

కనిగిరి పట్టణంలోని నాగుల చెరువుకు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకునే వారిపై చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని నాగుల చెరువుకు వస్తున్న నీటి ప్రవాహాన్ని మున్సిపల్ చైర్మన్ గురువారం పరిశీలించారు. గ్రానైట్ క్వారీలు, రియల్ ఎస్టేట్ వెంచర్ల దారులు నీటి ప్రవాహాన్ని అడ్డుకొనేందుకు చేస్తున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ గ్రానైట్ క్వారీల నిర్వాహకులు గ్రానైట్ వ్యర్థాలు, మట్టిని కాలువలో అడ్డుగా వేయడం కొండ ఎగువ ప్రాంతం నుంచి నాగుల చెరువు వచ్చే నీటి ప్రవాహానికి ఆంటకంగా మారిందన్నారు. వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. పట్టణంలో భూగర్భ జలాలు అడుగంటినట్లు తెలిపారు. పెద్ద చెరువు, నాగుల చెరువుకు వర్షాలు వచ్చినప్పుడు నీరు చేరితే భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెన్నా ఏడుకొండలు, పసుపులేటి అరుణోదర్, చిన్నిగారి కొండలు, షేక్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పోలీసు మాక్‌డ్రిల్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కౌంటింగ్ రోజున శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వు కేంద్ర పోలీసు బలగాలు తీసుకునే చర్యలపై యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో గురువారం నిర్వహించిన మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ విశేషంగా ఆకట్టుకుంది. ఎస్పీ గరుడ సుమిత్ సునీల్ ఆదేశాలతో డిఎస్పీ బాల సుందర్‌రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఎలా స్పందిస్తారో ప్రత్యక్షంగా ప్రజలకు చూపించారు. హింసాత్మక సంఘటన జరిగితే గుంపును నియంత్రించేందుకు చేసే హెచ్చరికలను ప్రయోగాత్మకంగా చూపించారు. హెచ్చరిక వినకపోతే వారు మెజిస్ట్రేట్ అనుమతితో భాష్పవాయు ప్రయోగం, తమను తాము రక్షించుకోవటానికి లాఠీఛార్జ్జి, ఆపై వాటర్ క్యానన్ వినియోగం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో



గిద్దలూరులో మాక్ డ్రిల్‌లో భాగంగా అల్లరి మూకల ప్రదర్శన


యర్రగొండపాలెంలో గాలిలోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు

ప్రదర్శించారు. మాక్ డ్రిల్‌లో పాల్గొన్న పోలీసులు ఆద్యంతం రక్తి కట్టించడంతో చూసిన ప్రజలు మంత్రముగ్ధుయ్యారు. తొలుత అక్కడ నిజంగానే యుద్ధ వాతావరణం నెలకొందని కొందరు పరుగులు తీశారు. ఆ తర్వాత అక్కడ ఉన్న వారంతా మఫ్టీలో ఉన్న పోలీసులేనని ఆసక్తిగా గమనించారు. ఈ సందర్భంగా మార్కాపురం డిఎస్పీ బాల సుందరరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. కౌంటింగ్ సందర్భంగా ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే నియంత్రించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను నియమించామని తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం సీఐ రాములు నాయక్, ఎస్ఐ సుదర్శన్‌తో పాటు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఎస్పీ బాలసుందరరావు

గిద్దలూరు: ఏపీలో జూన్ 4న ఓట్ల లెక్కింపునకు అధికారులు సిద్ధమవుతున్న తరుణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గిద్దలూరు పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్ లోని కసరత్తులు, వాస్తవ సంఘర్షణలను పోలిఉండేలా వాస్తవికంగా కళ్లకు కట్టినట్లు పోలీసులు చూపించారు. ఎన్నికల ఫలితాల రోజు, ఆ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పోలీసుల నిర్లక్ష్యం ఒక కారణమని పెద్దఎత్తున విమర్శలు వస్తున్న తరుణంలో అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మాక్ డ్రిల్‌లో ఎఎస్పీ అశోక్‌బాబు, గిద్దలూరు ఎస్ఐ వెంకటేశ్వరరావు, పోలీసు అదనపు బలగాలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వేసవి శిక్షణను ఇస్తున్న గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకు రాలు కటికల ఝాన్సీ అన్నారు. గురువారం యర్రగొండపాలెంలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవులను ఎలాంటి ప్రణాళిక లేకుండా క్షణాల్లో సెలవులు వృథాగా ఆవిరైపోతాయన్నారు. గ్రంథాలయంలో నిర్వహించే వేసవి శిబిరంలో పాల్గొని కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు, సైన్సు, క్విజ్, పురాణాలు, చరిత్ర వంటి అనేక రకాలైన పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. క్యారంబోర్డు, చదరంగం లాంటివి కూడా ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థీ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


గ్రంథాలయంలో యోగా చేస్తున్న విద్యార్థులు

అలంకారప్రాయంగా చెత్త సంపద కేంద్రం

రాజుపాలెం గ్రామంలో అధ్వానంగా పారిశుధ్యం • హైస్కూల్ ఆవరణలోనే డంపు యార్డు

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలంలోని రాజుపాలెం పంచాయతీలో పారిశుధ్య మెరుగుదలకు ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త సంపద తయారీ కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. గ్రీన్ అంబాసిడర్లకు కొన్ని నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు విధులకు అరుదుగా వస్తూపోతూ ఉంటారు. చెత్త సేకరణకు, పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వ కాలంలో చెత్త సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో రోజువారి విడుదలయ్యే చెత్తను సేకరించి ఆ కేంద్రాలకు తరలించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. మండలంలోని 14 పంచాయతీలలో ఆ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాలకులు పట్టించుకోకపోవడంతో కొంతకాలంగా గ్రామాల్లో రోడ్ల వెంట చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయింది. రాజుపాలెం గ్రామంలో హైస్కూల్ ఆవరణలోనే చెత్త వేస్తుండడంతో అది కాస్తా డంపు యార్డ్‌గా రూపాంతరం చెందుతోంది. గ్రామంలోని చెత్త సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా, పేకాటరాయులకు అడ్డాగా మారింది. ఘన వ్యర్థాల నిర్వహణ ద్వారా పంచాయతీలకు ఆదాయాన్ని వృద్ధి చేసేందుకు ఓడిఎస్ గ్రామాలుగా తీర్చిదిద్ది ప్రభుత్వ ప్రోత్సాహం పొందేందుకు అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. హరిత రాయబారులకు వేతనాలు చెల్లించకపోవడంతో ఆశాజనకంగా విధులకు హాజరౌతున్నారు. దీంతో గ్రామాలలో పారిశుధ్యం పడకేసి ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన చెత్త సంపద తయారీ కేంద్రాల్లో ఒక్క కేంద్రం నుంచి కూడా ఎరువు తయారు చేసిన దాఖలాలు లేవు. అలాగే గృహాల నుంచి రోజువారీ విడుదలయ్యే చెత్తను ఆ కేంద్రాలకు తరలించేందుకు ప్రభుత్వం పంచాయతీలకు రిక్షాలను అందజేసింది. చెత్తను వేసేందుకు ప్రతి ఇంటికి రెండు చొప్పున డబ్బాలు పంపిణీ చేసింది. గతంలో చెత్తను సేకరించిన హరిత రాయబారులు చెత్త ఎక్కడ వేయాలో తెలియక రోడ్ల వెంబడి పడవేసి వెళుతున్నారు. అన్ని గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను, వ్యర్థ పదార్థాలను పడవేస్తుండడంతో గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొంది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు వృథాగా పడి ఉండడంతో అధికారుల తీరును ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. అధికారులు మాత్రం వీటిని వినియోగంలోకి తీసుకురావాలంటే ఖర్చుతో కూడుకున్న పని అని చేతులెత్తేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి అలంకారప్రాయంగా ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


రాజుపాలెంలో అలంకారప్రాయంగా చెత్త సంపద కేంద్రం


డంప్‌యార్డుగా మారిన హైస్కూలు ఆవరణ


సమ్మర్ క్యాంప్‌లో పాల్గొని ఫన్నీ మేథ్స్ చెప్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్

కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సమ్మర్ క్యాంపు 4వ రోజు గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ప్రతి సంవత్సరం పిల్లలకు సమ్మర్ క్యాంపును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. 4వ రోజున విద్యార్థులకు ఫన్నీ మేథ్స్ గురించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ క్లాస్ బోధించారు. ఈ క్యాంపులో 23 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సమ్మర్ క్యాంపును ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి పర్యవేక్షించారు.


వేసవి శిక్షణా శిబిరంలో కథలు చదువుతున్న పిల్లలు

వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు గురించి అర్చకులు శివరామకృష్ణ పిల్లలకు వివరించారు. శిక్షణా కార్యక్రమమైన 9వ రోజు ప్రారంభంలో పిల్లల చేత కథలు చెప్పించారు. కథలు చదివించారు. తరువాత చదరంగం, స్కిప్పింగ్, క్యారమ్, ల్యూడో స్నేక్ ఆటలను ఆడించారు. అనంతరం పుస్తక సమీక్షల గురించి రెగ్యులర్ టీచర్ సూర్య వివరించారు. ఈ శిబిరంలో 16 మంది పిల్లలు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు కె సత్యనారాయణ పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న సిఐ సోమయ్య

పట్టణంలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-గిద్దలూరు

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పట్టణంలోని ఎస్టీ కాలనీ, టైలర్స్ కాలనీ, కొంగలవీడు రోడ్‌లోని పలు ప్రాంతాలలో గురువారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో పట్టణ సిఐ వైవి సోమయ్య పాల్గొన్నారు. కార్డెన్ సెర్చ్‌లో దస్త్రాలు లేని వాహనాలను పట్టుకున్నామని, అనుమానితులను ప్రశ్నించామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు పోలీసులకు సహకరించి, శాంతియుతంగా మెలగాలని కోరారు. ఈ ఆపరేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వరరావు, గిద్దలూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో అన్నదానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని విజయ గణపతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. గ్రామోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'జగనన్న కాలనీ' గృహ నిర్మాణాలు లేనట్టేనా?



బేస్మెంట్ స్థాయిలో నిలిచిపోయిన గృహాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో నిర్మించుకుంటున్న గృహాలు బేస్ మెంట్ స్థాయికే పరిమితం అయ్యాయి. గత నాలుగేళ్లుగా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకునేందుకు లబ్ధిదారులకు సరైన వసతులు లేక గృహ నిర్మాణాలు ముందుకు సాగలేదు. గృహ నిర్మాణ శాఖ అధికారులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పదే పదే లబ్ధిదారులకు అవగాహన కల్పించి, రకరకాల ఆశలు చూపించినప్పటికీ నిర్మాణాలకు లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. లబ్ధిదారులకు అందించే బిల్లులు సరిపడే పరిస్థితి లేకపోవడంతో అప్పులు చేసి గృహాలు నిర్మించుకోలేక అనేక మంది నిర్మాణాలను చేపట్టలేకపోయారు. కొంత మంది అద్దె గృహాల్లో నివసించేవారు అప్పులు చేసి మరీ అధికారుల వత్తిడికి తట్టుకోలేక అరకొరగా నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ అవి ముందుకు సాగక ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. ఈ ఏడాది వేసవి కాలం సమీపించిన సమయంలో గృహ నిర్మాణాలు చేపట్టుకునేందుకు ఎన్నికల నిబంధనలు అమలులోకి రావడం, దానికి ముందుగానే గృహ నిర్మాణ బిల్లులు మంజూరు కాకపోవడం వంటి సమస్యలతో నిర్మాణాలు నిలిచిపోయాయి. మండలంలో 2700 మందికిపైగా లబ్ధిదారులకు నివేశన స్థలాలు కేటాయించారు. వీటిలో ప్రధానంగా భట్టిప్రోలులో 1100 మంది లబ్ధిదారులకు స్థలాలు ఇచ్చారు. ఇచ్చిన స్థలాలు పూర్తిగా పల్లపు ప్రాంతాలు కావడంతో గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అనువుగా లేవు. దీంతో అనేకమంది లబ్ధిదారులు ముందుకు రాలేదు. స్థలాల్లో మెరకలు తోలించాలని, రహదారులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ స్థానిక నాయకులే వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా చేతివాటం చూపడంతో మెరకలు కూడా పూర్తిగా తోలలేదు. ప్రస్తుతం వర్షాలు ప్రారంభమైతే కాలనీలో ఎక్కడికి అక్కడ వర్షపు నీరు నిలబడటంతో గృహ నిర్మాణాలు చేపట్టాలనుకున్న లబ్ధిదారులకు మెటీరియల్ వెళ్లే మార్గం లేక నిర్మాణ పనులను చేపట్టలేకపోతున్నారు.

రోడ్డు కూడా లేకుండా నిర్మాణాలు ఎలా చేయగలం

నిరుపేదలకు జగన్మోహన్‌రెడ్డి నివేశన స్థలాలు ఇవ్వడం అభినందనీయమే. కానీ ఆ స్థలాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయటంలో విఫలం చెందారనే ఆరోపణలు ఉన్నాయి. లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్టి నివాసం ఉండటానికి అవసరమైన రహదారుల నిర్మాణం, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటి కనీసం వసతులు ప్రభుత్వమే ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు తప్ప అనేక కాలనీలో రహదారుల నిర్మాణం, త్రాగునీటి వసతి లేకపోవటంతో గృహ నిర్మాణాలు చేపట్టలేకపోతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. గృహ నిర్మాణానికి ప్రభుత్వం అందించే రూ.1.80లక్షలు పునాదికి సరిపోవటం లేదని చెబుతున్నారు. గృహనిర్మాణ నిధులు రూ.3లక్షలపైగా పెంచితే తప్ప గృహ నిర్మాణాలు చేయలేమని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఎన్నికల ఫలితాలు వెలువడి నూతన ప్రభుత్వం ఏర్పడే నాటికి వర్షాలు ప్రారంభమయ్యే పరిస్థితిలో ఉన్నాయని, వీటి దృష్ట్యా ఈ ఏడాది జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు చేపట్టే అవకాశాలు కనిపించడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు.



వర్షాలకు చిద్రమైన రహదారులు

పచ్చిరొట్ట పైర్లతో రైతులకు రెట్టింపు ప్రయోజనాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

పచ్చి రొట్టె పైర్లతో రైతులు రెట్టింపు ప్రయోజనాలు పొందవచ్చని ఎఓ లావణ్య తెలిపారు. మండలంలోని ఏల్చూరులో రైతులకు పచ్చిరొట్టె విత్తనాలను ఆమె గురు వారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి 70 క్వింటాళ్ల జీలుగ, 70క్వింటాళ్ల జనుము, 50క్వింటాళ్ల పిల్లి పెసర్ల విత్తనాలు రావడంతో రైతు భరోసా కేంద్రాల ద్వారా 50శాతం రాయితీతో ఎకరానికి 10కేజీల చొప్పున రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. అధిక దిగుబడుల కోసం రసాయనిక ఎరువుల మోతాదు కు మించి వాడినందున దిగుబడులు పెరగకపోగా భూమిలోని పోషకాలు దెబ్బతిని నేల నిస్సారమవుతుందని అన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం మంచిదని చెప్పా రు. అయితే దాని లభ్యత తగ్గిన నేపథ్యంలో పచ్చి రొట్ట పైర్ల సాగు ఉత్తమం అన్నారు. ప్రధాన పంటల సాగుకు ముందు జీలుగ, జనుము, పిల్లి పెసర పైర్లు సాగు చేపట్టా లని రైతులకు సూచించారు. పచ్చిరొట్ట పైర్ల వల్ల నేలకు నీటిని, పోషకాలను నిలిపే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ఈ పైరును పూత దశలో నేలలో కలిపి దున్నితే అవి భూమిలో కుళ్ళి విడుదల చేసే ఆమ్లాల వల్ల నేలలో మొక్కలకు పొటాష్ అందటమే గాక గాల్లోని నత్రజని నేలలో స్థిరీకరణ అవుతుందని అన్నారు. ప్రధాన పంటకు 50కిలోల ఎరువును తగ్గించి వాడవచ్చని అన్నారు. జనుము ఎకరానికి 16నుండి 24కిలోలు, జీలుగ 12 నుండి 24 కిలోలు వాడితే తగు మోతాదులో నత్రజని, భాస్వరం, పొటాష్ లభిస్తుందని అన్నారు. దీని ద్వారా భూసారం పెరిగి చౌడు భూముల సైతం క్రమంగా సాధా రణ స్థితి వస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంకొల్లు : రైతులకు పచ్చిరొట్ట ఎరువుల కొరకు జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు రాయితీపై పంపిణీ చేస్తు న్నట్లు ఎఓ ఎ వేణుగోపాల్ తెలిపారు. రైతు భరోసా కేంద్రా ల్లో రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకొని వెళ్లి నమోదు చేయించుకుని 50శాతం రాయితీతో విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. జనుము, జీలుగ విత్తనాలు కేజీ రూ.88 కాగా రాయితీ పోను కేజీ రూ.44కే అందిస్తారని తెలిపారు.

పంగులూరు : రైతులకు కావలసిన జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలు రాయితీపై ఇవ్వనున్నట్లు ఎఓ కె సుబ్బారెడ్డి గురువారం తెలిపారు. జీలుగ, జనుము విత్తనాలు 10కిలోల ప్యాకెట్ ఒక్కొక్కటి రూ.440, పిల్లి పెసర 8కేజీల ప్యాకెట్ రూ.536కు ఇస్తామని చెప్పారు. ఒక ఎకరం ఉన్న రైతుకు 10కిలోలు, ఎకరం నుండి రెండు ఎకరాల్లోపు రైతులకు 20కిలోలు, 2నుండి 3ఎకరాల్లోపు రైతులకు 30 కిలోలు, 3నుండి 4ఎకరాల్లోపు రైతులకు 40కిలోలు, 5 ఎకరాల్లోపు రైతులకు 50కిలోల విత్తనాలు ఇస్తామని చెప్పారు.

చెరుకుపల్లి : రైతు భరోసా కేంద్రాలలో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎఓ టి బాలాజీ గంగాధర్ తెలిపారు. 50శాతం రాయితీపై జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన బి ఫార్మసీ విద్యార్థులు

ప్రజాశక్తి - వేటపాలెం

కాకినాడ జెఎన్‌టియు గత మార్చిలో నిర్వహించిన బి ఫార్మసీ 4వ సంవత్సరం 2వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో సెయింట్ ఆన్స్ ఫార్మసీ కళాశాల బి ఫార్మసీ విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. బి ఫార్మసి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ వివి నాగేశ్వరరావు తెలిపారు. ఉత్తమ విద్యా బోధన, మంచి లైబ్రరి సౌకర్యం, అత్యాధునిక ప్రయోగాశాల, ఉచితంగా ఇంటర్ నెట్, కమ్యూనికేషన్ స్కిల్స్ బోధన, అత్యాధునిక కంప్యూటర్ లాబ్ వంటి సౌకర్యాలు కల్పించడం వల్లనే ఈ ఫలితాలు సాధించగలిగామని తెలిపారు. బి ఫార్మసి విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ఆకాంక్షించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్, హెటిరో డ్రగ్స్, దివీస్ ల్యాబ్స్ వంటి ఫార్మాస్యూటికల్ కంపెనీల్లో ఆకర్షణీయమైన వేతనాలతో ఉద్యోగాలకు ఎంపికవ్వటం ఆనందదాయకమైన విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, విద్యార్థుల కృషిని, అధ్యాపకుల ప్రోత్సాహాన్ని కొనియాడారు. కళాశాల యాజమాన్యం అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, ప్రిన్సిపాల్, అధ్యాపకేతర సిబ్బంది నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన బి ఫార్మసి విద్యార్థులను అభినందించారు.



కార్యకర్తల సమావేశంలో ఎంఎం కొండయ్య

విజయంపై కొండయ్య ధీమా

ప్రజాశక్తి - చీరాల

ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఎంఎం కొండయ్య ధీమా వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ముఖ్యనేతలతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, నరసింహారావు, కొత్తపేట మాజీ ఉపసర్పంచి కౌతరపు జనార్దనరావు, బుర్లవారిపాలెం మాజీ ఉపసర్పంచి గవిని నారాయణ, అక్కాయపాలెం మాజీ సర్పంచి జంగిలి రామారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యం

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణ అలవర్చు కోవాలని గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు. వేసవి తరగతుల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు గణిత పాఠ్యాంశాలపై ఫ్యాకల్టీ జిలాని అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల మానసిక ఆనందం కోసం ఫన్నీ గేమ్ పోటీలు నిర్వహించారు.

సీనియర్ జర్నలిస్ట్ అల్లాబక్షి మృతి

ప్రజాశక్తి - బాపట్ల



సీనియర్ జర్నలిస్టు అల్లా బక్షి

సీనియర్ జర్నలిస్ట్ అల్లాబక్షి మృతి చెందారు. నాలుగు దశాబ్దాలుగా ఈనాడు దినపత్రిక తో పాటు వివిధ పత్రిక ల్లో ఆయన విలేకరిగా పనిచేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ గురు వారం తుది శ్వాస విడిచారు. పట్టణంలోని ఇస్లాంపేటలో అంత్యక్రియలు శుక్రవారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్, ఎంఎల్ఎ కోన రఘుపతి, ప్రెస్ క్లబ్, బాపట్ల జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు సంతాపం తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

హైదరాబాదులో యువకుడు మృతి

ప్రజాశక్తి - పంగులూరు

హైదరాబాదు యాక్సిస్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్న పంగులూరు గ్రామానికి చెందిన షేక్ రమేష్ (22) మెట్రో రైల్ దిగుతూ కాలుజారి కిందపడి బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని గురువారం స్వగ్రామమైన పంగులూరు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. చేతికి అంది వచ్చిన కొడుకు మృతితో తల్లిదండ్రులు తల్లడిల్లి పోయారు. ఇంకా వివాహం కూడా కాని యువకుని మృతి గ్రామంలో విషాదం నింపింది.



వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ శేషగిరిరావు

విస్తృతంగా తనిఖీలు

ప్రజాశక్తి - చీరాల

ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఒకటో పట్టణ సిఐ శేషగిరిరావు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం పలు చోట్ల పోలీసు అధికారులు తనిఖీ చేశారు. అదే విధంగా పలు వాహనాలు తనిఖీ చేశారు. గ్రామాల్లో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు అనుమానాస్పదంగా, గుంపులుగా సంచరిస్తుంటే 100, 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.



బుద్ధుడు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రమేష్ రాంజీ

ఘనంగా బుద్ధ జయంతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం పాటు పడిన గౌతమ బుద్ధుని ఆశయాలను అనుకరిస్తూ నవ బుద్ధిష్టుడిగా మారిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగి స్తామని ఆది ఆంధ్ర నవ బుద్ధిష్ట సొసైటీ అధ్యక్షుడు, న్యాయవాది రమేష్ రాంజీ పేర్కొన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధ జయంతిని మండలంలోని కోళ్లపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఐలు రాష్ట్ర కన్వీనర్ గోరుముచ్చు శాంత కుమార్, గుదేటి సురేష్ కుమార్, బ్రహ్మేశ్వరరావు, కూరపాటి కిషోర్, పంతగాని నాగేశ్వరరావు, కర్ర బాబు రావు, లంక శివ, వెంకటేశ్వరరావు, జక్కుల భాను పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి తిరునాళ్ల

ప్రజాశక్తి - ఇంకొల్లు

పావులూరు పొలిమేర ఆంజనేయ స్వామి తిరుణాళ్ళ 3వ రోజు గురువారంతో ముగిసింది గురువారం ఆంజనేయస్వామి సువర్చలా దేవి కళ్యాణాన్ని వేద పండితులు నిర్వహించారు. భక్తులకు అన్నదానాలు నిర్వహించారు. స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సౌకర్యం ఉచితంగా కల్పించారు.

నిజాంపట్నం : గ్రామ దేవత, మత్స్యకారుల ఇలవేల్పు శ్రీ మొగదారమ్మ తల్లి శిడిమాను మహోత్సవం గురువారంతో వైభవంగా ముగిసింది. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావుతోపాటు వైసిపి నాయకులు మోపిదేవి రాజీవ్, మోపిదేవి హరనాథ్ బాబు, ఆలయ కమిటీ ఛైర్మన్ కన్నా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎస్ఐ జి శ్రీనివాసరావు తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

పెయింటర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక దళిత కాలనీకి చెందిన దాసరి రాంబాబు ఇంటికి రంగు వేస్తూ ఇంటి పైనుండి జారిపడి గురువారం గాయపడ్డాడు. కొన్నేళ్లుగా పెయింటింగ్ పనిచేస్తున్నాడు. గోడపైనుండి జారిపడటంతో చెవుల నుండి రక్తం కారుతున్నట్లు గమనించి ఒంగోలులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

సంతమాగులూరు : మండలంలోని ఏల్చూరులో ప్రమాద వశాత్తు చీరకు నిప్పంటుకొని గ్రామానికి చెందిన మహిళ గాయపడ్డారు. గ్రామంలోని బాల ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద దీపారాధన చేస్తుండగా పున్నాయమ్మ చీరకు నిప్పు అంటుకుని తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు ఆమెను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

ఆర్ఐఒకు ఎస్ఎఫ్ఐ లేఖ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో అకాడమీలు, కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఆర్ఐఒకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ లేఖ రాసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో గత రెండేళ్ల కాలంలో వివిధ రకాల పేర్లతో అకాడమీలు, షార్ట్ టర్మ్-లాంగ్ టర్మ్ కోచింగ్ సెంటర్లు ఎక్కువగా వెలిశాయన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని ట్యూషన్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుని వాటిని అడ్డం పెట్టుకొని ఇంటర్ అడ్మిషన్లను ఏదో ఒక కాలేజీలో నమోదు చేసి అకాడమీలలో చదువులు చెప్పించే కొత్త రకం వ్యవస్థ ఇంటర్మీడియట్లో ప్రారంభమైందన్నారు. ఇతర రాష్ట్రాల సిబ్బందితో ఏసి తరగతులు, తరగతికి 40 మంది మాత్రమే, జెఇఇ మెయిన్స్, నీట్, ఐఐటిలకు ప్రత్యేక తరగతులు వంటి ఆకర్షణీయ మాటలు చెప్పి తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను ఆసరాగా చేసుకుని లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. .ఇంటర్ బోర్డు అనుమతి లేకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులకు చదువు ఎలా చెబుతారని, వీటిని చూస్తూ విద్యాశాఖ అధికారులు ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ రంగంపై జరుగుతున్న ఈ దాడిని అడ్డుకోవాలని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్ఐఒకు అర్జీలు ఇచ్చినా నేటికీ ఆ సమస్యపై స్పందన లేదన్నారు. ఇప్పటికైనా తగిన రీతిలో విద్యా శాఖ, కలెక్టర్ స్పందించాలని కోరారు. లేకపోతే ఆర్ఐఒ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని తెలియజేశారు.

సివిల్ సప్లైస్ గోడౌన్‌ను కొనసాగించాలి

హమాలీల ధర్నా

ప్రజాశక్తి-పొదిలి

పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పొదిలి గోడౌన్ స్టాక్ పాయింట్‌ను కొనసాగించాలని కోరుతూ హమాలీలు గురువారం కేంద్రం వద్ద, తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ పొదిలి గోడౌన్ స్టాక్ పాయింట్ ను యధావిధిగా కొనసాగించాలన్నారు. మూడు మండలాలకు గతంలో లాగే రేషన్ సరుకులను చౌకదుకాణాలకు సరఫరా చేయాలని, కార్మికుల జీవనాధారాన్ని కాపాడటానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న హమాలీలు

బుద్ధుని బోధనలు అనుసరణీయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సకల జనుల విముక్తి కోసం బుద్ధుని బోధనలు అనుసరణీయమని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు తెలిపారు. స్థానిక 'మంచి పుస్తకం' షాపు వద్ద ఒంగోలు బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ నాగరిక సమాజం ఆరవ శతాబ్దంలో తత్వవేత్తలకు జన్మనిస్తే పలు రకాల తత్వాలను వారు సమాజానికి అందించారన్నారు. గౌతమ బుద్ధుడు వీటితో సంతృప్తి పడకుండా ఆరు సంవత్సరాలు ధ్యాన తపస్సు చేసి, జ్ఞానోదయం పొంది ప్రజలకు బోధించగా వారంతా సంఘాన్ని స్థాపించారన్నారు. ఆచరించవలసిన విధి విధానాలను తెలియజేసి సకలజనుల మేలు కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు గౌతమ్ బుద్ధుడు అని కొనియాడారు. త్రికరణలు, పంచశీలలు, అష్టాంగ మార్గం ఆచరించడం ద్వారా ఘర్షణ లేని, అసమానతలు లేని, దుఃఖం లేని మానవ సమాజం కోసం కృషి చేసి అటువంటి సమాజాన్ని నిర్మించాడని చెప్పారు. కార్యక్రమంలో బౌద్ధ ధర్మ ఉపవాస గాండ్ల హరిప్రసాద్, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, బౌద్ధ ధర్మ ప్రచార వేదిక నాయకులు కరణం రాఘవరావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఐఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సలార్, కార్మిక నాయకులు వేజెండ్ల శివరావు, అరుణోదయ నాయకులు సామ్యేల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చుండూరి రంగారావు

25న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంపిక పరీక్ష

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఈ నెల 25వ తేదీన బాపట్లలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో 200 మంది అభ్యర్థులు ఏపీపీఎస్సీ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. వీరి కోసం సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 7:30 నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. ఉదయం 8:30 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే జిల్లాలోని అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

జూన్ 6 వరకు

బాణాసంచా విక్రయాలు బంద్

- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు
- యువత ఘర్షణలకు దూరంగా ఉండాలి
- ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలలో ఎక్కడా కూడా జూన్ ఆరు వరకు బాణాసంచా విక్రయించరాదని, పెట్రోల్ బంక్ సిబ్బంది, యజమానులు విడిగా బాటిల్స్‌లో గానీ, క్యాన్‌లలో గానీ పెట్రోల్, డీజిల్ లను నింపరాదనిఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఎవరైనా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. అక్రమంగా దాచి ఉంచిన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, బాణాసంచా, పెట్రోలు, డీజిల్, మాదక ద్రవ్యాలు, పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు, సరైన పత్రాలు లేని అనుమానిత వాహనాలను సీజ్ చేసే లక్ష్యంతో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రత్యేక బలగాలతో చీరాల నియోజకవర్గంలోని చీరాల-1 టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వైకుంఠపురం, చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రసాద్ నగర్, అద్దంకి నియోజకవర్గంలోని అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో కొటికలపూడి గ్రామం, రేపల్లె నియోజకవర్గంలోని నగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చినమట్లపూడి గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సమయంలో, తదనంతరం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, శాంతిభద్రతలను పరిరక్షించే ఉద్దేశంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేసి, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కౌంటింగ్ వరకు నిరంతరం అనుమానిత ప్రాంతాలలో కార్డన్‌సెర్చ్‌లు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినా, ఘర్షణలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర సమయాలలో నమోదు చేసే కేసులు కన్నా, ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసుల యొక్క తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. తద్వారా ఘర్షణలకు పాల్పడిన యువతకు ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను పొందలేరని తెలిపారు. కనుక యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఘర్షణలకు దూరంగా ఉండాలని, ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని, ఎవరైనా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడుతున్న వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు గానీ, డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. జిల్లా పోలీస్ అధికారులు కార్డెన్ సెర్చ్ నిర్వహించే సమయంలో ఎక్కడైనా బాణాసంచా లేదా బాటిళ్లలో, క్యాన్‌లలో పెట్రోల్, డీజిల్ నింపి ఉంటే వాటిని సీజ్ చేయాలని, వాటిని ఎవరు విక్రయించారు అనే విషయాన్ని, తెలుసుకొని వారిపై కూడా కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.


ట్రోఫీ అందుకుంటున్న టీమ్

విజేత 'బిఎంటి రైడర్స్'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు సిఎస్ఆర్ శర్మ కళాశాల క్రీడా మైదానంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న యాక్షన్ లీగ్-2024 విజేతగా బిఎంటి రైడర్స్, ఉప విజేతగా శుభం వారియర్ జట్లు నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ 9ఎ సైడ్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజర్ షేక్ హఫీజ్ ఆధ్వర్యంలో యాక్షన్ లీగ్ ఈనెల 20, 21, 22, 23 తేదీలో జరిగింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, హైకోర్టు న్యాయవాది మన్నం సుధీర్ కుమార్, ప్రకాశం జిల్లా హ్యాండ్ బాల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, బిఎంటి ఆటో మొబైల్ మేనేజర్ వెంకటేశ్వరరావు. ఫిజికల్ డైరెక్టర్ మాదాసు వినోద్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

ఓట్ల లెక్కింపునకు సిద్ధంగా ఉండాలి

ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఓట్ల లెక్కింపుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం ద్వారా మాట్లాడారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఆ కేంద్రంలో నిబంధనల మేరకు టేబుల్స్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్స్ ఏర్పాటుపై ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూముల భద్రత, సిసి కెమెరాలు నిఘా ఉండాలన్నారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలన్నారు. ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీతో చిత్రీకరించాలని ఆయన సూచించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఓట్ల లెక్కింపు సిబ్బంది నియామకం, బారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈసిఐ మార్గదర్శకాల మేరకు జిల్లాలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆయనకు వివరించారు. బాపట్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని, అదే మాదిరిగా ఓట్ల లెక్కింపునకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ నివేదించారు. వీక్షణ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య పాల్గొన్నారు.


వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రంజిత్‌బాషా

బాలికలకు అన్ని వసతులూ కల్పించండి

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బి.పద్మావతి
- బాలసదన్, శిశు గృహాలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాలసదన్, శిశు గృహాలో ఆశ్రయం పొందుతున్న బాలికలకు అన్ని వసతులు కల్పించాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఆదేశించారు. ఒంగోలు బాల సదన్, శిశు గృహను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలసదన్, శిశు గహాలో ఆశ్రయం పొందుతున్న బాలికలకు కల్పిస్తున్న వసతులపై వారితో స్వయంగా మాట్లాడారు. జువైనల్ జస్టిస్ యాక్ట్ ప్రకారంగా బాలసదన్‌లో అమలు చేస్తున్న విధివిధానాలు, రిజిస్టర్లను తనిఖీ చేసి సూచనలు, సలహాలు తెలియజేశారు. ఇతర జిల్లాలకు చెందిన బాలికల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. తరువాత శిశు గృహాను సందర్శించి ఆరు సంవత్సరాల లోపు శిశువులకు అందుతున్న న్యూట్రిషన్ హెల్త్ కండిషన్స్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దత్తత ప్రక్రియకు అర్హత ఉన్న వారిని త్వరితగతిన ఈ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. బాలసదన్, శిశు గహను సందర్శించిన అనంతరం ఇక్కడ అందిస్తున్న సేవలు సంతప్తికరంగా ఉన్నాయని బత్తుల పద్మావతి అభిప్రాయం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ సభ్యులు నీలిమ వంశీలత, అర్బన్ సిడిపిఓ ఫణిరాజు కుమారి, కె.శేఖర్‌బాబు, బాలల సంరక్షణ అధికారి ఇనిట్యూషనల్ కేర్, బాలసదనం సూపరింటెండెంట్ జీవిత, శిశు గృహ మేనేజర్ రాఫా హేరియట్ పాల్గొన్నారు.